నెలకు రెండు పర్యాయములుగా పరిమితి చేసుకొని ఔషధ వాడకం చేస్తుండటం చాలా ముఖ్యము వీలైనవారు పూర్తిగా బ్రహ్మచర్య నియమం పాటిస్తే ఇంకా అధికంగాను త్వరితంగాను సత్ఫలితాలను పొందగలరు

రసాయనిక ఔషధాలు వాడటంతో బాటుగా స్త్రీ-పురుషులు ప్రతి నిత్యము యోగాసనములు, ప్రాణాయామము అభ్యాసం చేస్తుంటే- అట్టి వారిని గురించి చెప్పవలసిన పనిలేదు. ఆసనముల ద్వారా నూతనోత్తేజము, ఉత్సాహము, చురుకుదనము, ఆరోగ్యము లభిస్తే, ప్రాణాయామము ద్వారా- జీవశక్తి అధికమై, ఆయుర్దాయము పెంపొందే అవకాశము లున్నవి. ఆయుర్దాయం పెంచుకోవటానికి ప్రాణాయామము అతి ముఖ్య సాధనము!

కొన్ని ముఖ్యమైన యోగాసనములు

1. పద్మాసనము :

శారీరక నాడీ వి రమున కీ ఆసనము చాలా ఉత్తమమైనది. ఇది స్త్రీలకు, పురుషులకు, పి లకు కూడా సులభసాధ్యమైనది ఈ ఆసనమును అభా స నర్చి, ప్రతి ము 10-15 నిమిషములు ఆసనమునం దుండిన ఉద కోశ నందలి దీమండలము లందు రక్త ప్రసరణము క్రమ బద్ధ , వి ధ రోగములు నశించి, శారీరక శక్తి తగినంతగా లభిస్తు టుం న కలో- కాళ్ళు, మోకాళ్ళ నొప్పి పుట్టుట అనేది ఉండగ అంతేగాక, మానసిక నిశ్చలత్వము కలిగి, నరముల బలహీనత ల రించగలవు

విధానము :- ఈ ఆసనము వేయుటకు ముందుగా సమానమైన ప్రదేశములో చక్కగా కూర్చుని- రెండు కాళ్ళు ముందుకు చాపి, ఆ తరువాత ఎడమకాలును దెచ్చి కుడి తొడపై నుంచి, తిరిగి కుడి కాలును దెచ్చి ఎడమ తొడపై బెట్టి, రెండు పాదముల యొక్క మడమలు పొత్తి

కడుపుకు తాకునట్లు అమర్చి, వెన్నుపూస వంగకుండా- దేహమును నిటారుగా నుంచి, రెండు చేతులను- రెండు మోకాళ్ళపై ఉంచి, నిశ్చలంగా కూర్చుండవలెను. ఈ విధంగా పద్మాసనంలో- ఎంత ఎక్కువ లం కూర్చుంటే అంత మం ది. ప్రారంభంలో కొంచెం కష్టంగా న్నప టికీ- అభ్యాస క్రమంలో చాలా హాయిగా నుండగలదు

యోగ ముద్రాసనము :

ఇది, పొట్టకు సంబంధించిన- అన్ని విధములైన రుగ్మతలను పోగొట్టి, వెన్ను నందు గల నాడీమండలము నందు రక్త ప్రసారము సాఫీగా జరుగునట్లు చేయుటలో ఈ ఆసనము ఉపయోగపడగలదు. దీనిని రెండు-మూడు నిమిషముల కాలము అభ్యాసము చేయుట మంచిది. ఈ ఆసనము వేయుట వలన మలబద్ధకము అంతరించి, సకాల విరేచనము కాగలదు మరియు నరములకు పటుత్వము, ధాతువృద్ధి జనించి, రసాయనిక ఔషధనులు శీఘ్రముగా ఫలితము లిచ్చుటకు తోడ్పడగలదు- స్త్రీలకు ఋతు సంబంధమైన అన్ని వ్యాధులను పోగొట్టి, గర్భాశయమును ఆరోగ్యవంతముగా నుంచగలదు.

విధానము - ముందుగా పద్మాసనమును వేసిన పిమ్మట, కుడి చేతిని వీపు వెను భాగంగా పోనిచ్చి, కుడికాలి బొటనవ్రేలిని పట్టుకొని అదే విధంగా డమ చేతిని కూడా వీపు వెనుక ప్రక్కగా పోనిచ్చి, ఎడమ కాలి టన వ్రేలిని పట్టుకొని, వెన్నును- నిటారుగా నుంచి, తగినంత శ్వా ను పీల్చి, నెమ్మదిగా ముందుకు వ గి, ముఖమును భూమికి తాకింప లెను. ఈ ప్రకారం రెండు-మూడు మిషాల వరకు ండి, తిరిగి నె దిగా పైకి లేచి, యథా ప్రకారం రా ను

యోగ ముద్రాసనము ప్రతి దినము అభ్యా ం సేవారికి- సామాన్యంగా ఏ వ్యాధులు దరిజేరవు ముందుకు వం టప్పుడు, తిరిగి పైకి లేచే సమయంలోను- నిదానముతో కూడిన జాగ్ర చాలా అవసరము !

వీపు మధ్యభాగంలో గల వెన్నెముకకు- ఏ విధమైన ప్రమాదము, ఒత్తిడి కగలని విధంగా ఈ ఆసనాన్ని అభ్యాసం చెయ్యాలి.

3. వి ప రీ త క ర ణి :

థైరాయిడ్, పిట్యూటరీ గ్రంథులకు సంబంధించిన దోషములు తొలగుటయేగాక, మెడ, తల, గొంతు భాగములలో గల నాడులు- పరిశుద్ధమై, రక్తప్రసారము సాఫీ కాగలదు. శరీరము ముడుతలు పడకుండా- నునుపుగా ఉండాలంటే ఈ ఆసనమునకు మించిన సాధనము మరొకటి లేదు.

విధానము - మొదట వెల్లకిలా ండుకొని, చేతులను శరీరమున కిరువైపుల ఆనించి, రెండు కాళ్ళను మముగా పైకెత్తిన పిమ్మట- చేతులు, భుజములపై శరీరభార ము నట్లుగా- మోచేతులను భూమికి తాకించి, అరచేతులతో- పిరుదులను ప కొని, మెల్లమెల్లగా కాళ్ళను- పిరుదులను పైకి లేపవలెను. ఈ వి ంగా పాదముల వ్రేళ్ళు తనకు కనుపించునంతవరకు వాటిని పైకి లేపి ఉంచటమే- విపరీతకరణి సాధనము! దీనిని సాధనా క్రమమునుబట్టి 5 నుంచి 15 నిమిషముల వరకు నిత్యము అభా స మొనర్చవలెను.

4. స ర్వా ంగా సనము :

దేహావ వములు- క్తివంతములై, పుష్టికర గా నుండుటకు- ఈ ఆసనము శేషముగా ద్పడగలదు. 15 ంచి 30 నిమిషముల వరకు ఈ ఆస ము నందుండవచ్చును. ఇది శ రము నందలి అన్ని అవయవములకు మేలు గూర్చి, దేహమును ఆ గ్యవంతముగా తీర్చిదిద్దగలదు. ప్రతినిత్యము క్రమముదప్పక ఈఆసనము వేయుచున్నయెడల- వయసు పెరిగేకొలది శరీరంలో కలిగే వృద్ధాప్య లక్షణాలైన- వెంట్రుకలు తెల్లబడుట, శరీరము ముడుతలు పడుట, రక్త-మాంసములు క్షీణించుట, కృశించుట అనునట్టి దుర్లక్షణములను పారద్రోలి, శరీరమునకు-

మృదుత్వమును, కాంతిని కలుగజేసి; నూతనోత్సాహము నొసంగి, నవ యౌవనుల వలె కనిపించునట్లు చేయగలదు.

విధానము - ఈ ఆసన ప్రారంభమంతా విపరీతకరణి వలెనే ఉంటుంది. అంటే- ముందుగా విపరీత కరణిని వేసిన తరువాత- పిరుదులకు పై భాగమైన వీపు కూడా పైకి లేచు విధంగా చేయవలెను. భుజముల యొక్క మధ్యభాగము, మెడ, శిరస్సు తప్ప- మిగిలిన శరీర మంతా పైకి లేపి, గడ్డమును హృదయమున కానునట్లు ఉంచిన- సర్వాంగాసనము కాగలదు

ఇంతవరకు దెలుపబడిన నాల్గు ఆసనములు- శరీరము పుష్టిగానూ, ఎంతకాలమైనా అందంగా ఉండటానికి బాగా ఉపకరించటమేగాక- వీటిని ఎవరికి వారే అభ్యాసం (గురువు లేకుండా) చేసుకోవటానికి వీలు కలిగి యున్నవి ఇంకా అనేక ఆసనములు- వివిధ ఫలితాలను కలుగజేయ గలవు. వానిలో .. శీర్షాసనం- వీర్యవృద్ధిని, తేజో-జీవశక్తులను అపారంగా ప్రాప్తింప జేయగలదు. దీనిని గురుముఖంగా అభ్యసించుట చాలా అవసరము !

ఆసనములు వేసిన పిమ్మట- 1 గంట విశ్రాంతిని పొందిన పిమ్మటనే స్నానము చెయ్యాలి. వెంటనే స్నానం పనికిరాదు. అజీర్ణం, మలబద్ధకము లాంటి బాధలున్నవారు- ఒక చెంబు మంచినీ త్రాగిన తరువాత ఆసనాలు వెయ్యటం ముఖ్యం! ఆసనములు ర్తి ఐన పిమ్మట నిమ్మకాయల రసం, తేనె కలిపిన- ఒక గ్లాస్ నీటి సేవిస్తుండాలి. ఆసన సాధనలో- తొందరకన్నా "నిదానం ప్రధానం" అని గుర్తించాలి

ప్రాణాయామము

ప్రాణాయామ మానవులపాలిటి మహత్తర వరప్రసాదమని ్రక తప్పదు. ఎం ఎత్త ననగా- దీనిని సాధన జేయుట వలన- క్షణము తరుముకొని చ్చే మృత్యువు దూరంగా తొలగిపోతుంటుంది

ఈ ప్రాణాయామమును పరిపూర్ణముగా అభ్యసించిన దేవతలు- మృత్యుంజయులై ఉన్నారు మన పురాణగాధయు పరికించి చూచిన- ఎందరెందరో సిద్ధులు, ఋషులు- ఈ సాధన ద్వారా బహుకాలము నూతన శక్తితో జీవించుటేగాక, బహు ముఖ ప్రజ్ఞాశాలురై, లోకోపకారము నెన్ని టి జేసినట్లు కనుపించుచున్నది పూర్వకాలంలో భారతదేశమందు పు మలతో బాటు స్త్రీలు కూడా నిరంతర ప్రాణాయామ సాధన గావించి న్నారు. ఈ సాధన వలన యొనగూరు- "సత్ఫలితములు ఇవి" అని ప్పుటకు శక్యముగానివై యున్నవి ప్రాణాయామ సాధనము ఏ వయసు వారైనను- స్త్రీలు, పురుషులు, బాలురు కూడా జేయవచ్చును భోజనానంతరం (ఆహారానంతరం) 5-6 గంటల వరకు ప్రాణాయామ సాధన పనికిరాదు హృద్రోగము, గుండె దడ, హృదయ దౌర్బల్యము, ఆస్త్మా లాంటి శ్వాసకోశ, హృదయ సంబంధిత వ్యాధులు-బాధలు గలవారు మాత్రం ప్రాణాయామ సాధన చెయ్యకూడదు. ఊబ శరీరము, పెద్ద బాన కడుపు గల వారికి ఈ సాధన ఫలించుట దుర్లభము! ముఖ్యం, వ్యాయామము, ఆసనముల ద్వారా ఇంకా ఇతర సాధనముల ద్వా శరిరము నందలి మలములను పారద్రోలి, సమస్త నాడీమండలములను పరిశుద్ధముగా నుంచుకొన్న వారికి మాత్రమే- ప్రాణాయామ సాధన వలన సత్ఫలితములు లభిస్తవి.

చక్కని గాలి, వెలుగు ప్రసరించే ఏకాంత దేశంలో ఈ సాధన కసాగించటం చాలా మంచిది. ప్రాతఃకాలం ు, సాయంకాలము ందు విశేషించి అర్ధరాత్రి 12 గంటలు దాటిన ట సాధన చేయు న్న యెడల శ్రీఘము అభ్యాసం కొనసాగగలదు ఈగలు, దోమలు, మి కీటకాదులు లేని రిశుద్ధ ప్రదేశంలో- సమతలం గల స్థలములో! ఒక మెత్తని ఆసనము న గుడ్డను పరచి, పద్మాసనంవేసి, స్థిమితంగా కూర్చుని, ఈ సాధన ప్రక్రమించాలి.

"ప్రాణ " అనగా గాలి ! మానవులకు అనుక్షణము ఉచ్ఛ్వాస నిశ్వాసముల ద్వారా శరీరం లోపలికి-బయటికి పయనించే- గాలి వాయ రూపమైనది. " ణ"మనే గాలి శరీరాంతర్గత జీవరూపమైనదిగా గుర్తించాలి. సాధనకు ందు స్థిరమైన ఆసనము నందు (పద్మాసనము వేసుకొని కూర్చుని, శరీరమును నిటారుగా నిలిపి, మెడ, తల చక్కగా సమముగా నుంచి, కుడిచేతి బొటనవ్రేలు, మధ్యవ్రేలు, ఉంగరపు వ్రేళ్ళతో ముక్కును పట్టుకొని, ఎడమ నాసారంధ్రము మాత్రమే మూసి, కుడి ముక్కు రంధ్రము ద్వారా లోపలి గాలిని బయటికి పారద్రోలాలి అటు పిమ్మట కుడి రంధ్రమును మూసి, ఎడమ ముక్కు రంధ్రము ద్వారా గాలిని బాగా లోపలికి పీల్చాలి ! ఇలా పీల్చబడే గాలి- శ్వాసకోశం దాటి, బొడ్డువంకు వెళ్ళునట్లు పీల్చవలసి ఉంటుంది కొందరు- గాలిని కంఠం వరకే పీల్చి, వదులుతుంటారు దీని ద్వారా ఫలశూన్యమేగాక ; కష్టం మాత్రమే మిగులుతుంది. శ్వాసకోశముల వరకు గాలి పీల్చటం రెండవ పక్షం ! నాభివరకు గాలిని పీల్చగలుగుట ఉత్తమ విధానం!! గాలిని పీల్చిన పిమ్మట రెండు ముక్కు రంధ్రములు మూసి ఉంచి, నిశ్చలంగా ఉండి, తిరిగి ఎడమ రంధ్రమును మూసి, కుడి రంధ్రము ద్వారా- లోపలి గాలిని మెల్లగా బయటకి వదలాలి. తిరిగి అదే విధంగా కుడి నాసా రంధ్రము ద్వారా గాలిని నాభివరకు పీల్చి, కొంత సమయము – లోపలే బంధించి, ఎడమ నాసారంధ్రము ద్వారా- బయటకి వదలాలి. ఈ విధంగా అభ్యాసం చేస్తూ, ఉచ్ఛ్వాస- నిశ్వాసాల్ని అదుపులోకి తీసుకు రావాలి.

ప్రాణాయామములో గాలి పీల్చి, లోపల నిలిపి; బయటకి వదిలే విధానం - కొంత కాలనియమాని పాటిస్తుండటం చాలా ముఖ్యము. ప్రారంభములో సాధన చేసేవా - 4 సెకండ్ల కాలము- గాలిపీల్చి, 16 సెకండ్ల కాలము లోపల బంధించి, తిరిగి 8 సెకండ్ల కాలము బయట వదలాలి. ఈ కాల నియమాన్ని పాటిస్తూ క్రమం తప్పక

అభ్యాసం కొనసాగించి, ఆ తరువాత ఈ కాల వ్యవధిని కొంచెంకొంచెంగా పెంచుకుంటూ పోవాలి. ఆ విధంగా పెంపొందబడే కాల వ్యవధి ఈ క్రింది విధంగా ఉండటం చాలా అవసరము

గాలి పీల్చు కాలము (పూరకము) సెకండ్సు	గాలి నింపు కాలము (కుంభకము) సెకండ్సు	బయటికి వదలు కాలము (రేచకము) సెకండ్సు
1	4	2
5	20	10
10	40	20
15	60	80
20	80	40

క్రమక్రమంగా మాత్రమే ప్రాణాయామ కాలాన్ని పెంచు పోవాలి గానీ, ఒకేమారు మూర్ఖంగా ఎక్కువకాలం గాలిని లోపల నిలు కూడదు అభ్యాసక్రమా న్ననుసరించి ఎంతకాలమైనా ప్రాణాయామా చేయవచ్చును. కానీ 1-4-2 నిష్పత్తి క్రమంలోనే అది కొనసాగాలి.

విశిష్టమైన ఈ ప్రాణాయామ సాధనవల్ల- ప్రాణశక్తి చైతన్య వంతమై, ఇంద్రియము లన్నియు చెప్పుచేతలలో నుండగలవు. గొప్ప ఆత్మశక్తి కలుగుతుంది శరీరము తేలికగా ఉండి, అన్ని పనులలో- చురుకుదనము, ఉత్సాహములు అధికముగా నుంటవి. కళ్ళల్లో- ఒక విధమైన మెఱపు వంటి కాంతి కలిగి, చూచినంత మాత్రముచేతనే- అందరినీ తమ చెప్పుచేతలలోకి తీసుకోగల శక్తి లభిస్తుంది అంతర్గతము లైన నాడీ మండలములు పరిశుభ్రముగా నుండుట వలన రోగములేవియు దరి రవు అధికమైన ప్రాణాయామము ద్వారా లభించే ఓజశ్శక్తి- ము లితనపు ఛాయలను దరిజేరనీక- పుష్టిగాను, ఓపికగాను ఉంచి, కొ శక్తిని ఎప్పటికప్పుడు కలుగజేయుచుండ గలదు.

స్త్రీలు - శరీర లావణ్యము
(కొన్ని చిట్కాలు)

ంతమంది వనితల యొక్క ముఖము చాలా అందంగా ఉండి, ముద్దొ ంటుంది. కానీ మాటలు- అతి కరోరంగా ఉంటుంటవి. మరి కొంద - టలు కడు రమణీయంగాను, వినసొంపుగాను ఉన్నప్ప టికీ, వా ము ము చాలా అసహ్యంగా ఉండి, చూడటానికి ఇష్టం జనిం చదు. ఇట్టి వా ప్రకృతి సిద్ధమైన అందుబాటులో గల వస్తువుల ద్వారా తమ ముఖ ు ందర్యాన్ని, మాటలను కూడా- ఆకర్షణీయంగాను, అతి కోమలంగాను చెనుకోవటానికి మార్గాలున్నవి. ఐతే కొంచెము శ్రమ అనుకోకుండా ప్రతినిత్యమూ క్రింద సూచించిన చిట్కాలు అమలు చేస్తుంటే- అంతఃపుర స్త్రీలవలె- అందచందాలు కలిగి, మధుర స్వరము కలిగి ఉండటం అసాధ్యం కాదని చెప్పవచ్చును

1 ప్ర ృతి ప్రసాదించిన "అక్కలకర్ర" అనే వస్తువు-మా లను తీర్చిదిద్దటంలో మేటి ! ముందుగా ఈ వస్తు ను దెచ్చి, శు పరచి, బాగా ఎ డబెట్టిన తరువాత మెత్తగా చూర్ణము గావించాలి. ఆ త వాత దాన్ని వ గాలితం బట్టి, మెత్తని అక్కలకర్ర చూర్ణాన్ని- ఒక సీ పోసి, భ పరచుకోవాలి. ప్ర తి ని త్య ం పరగడుపున- ఈ చూ ంలో తగినం తేనె కలిపి, నా కకు, గొంతు లోపలి భాగంలోను రా పదినిమిషాల అనంతరం కడిగి ండాలి ఈ ప్రకారం కొనసాగి స్తు టే- అతి త్వరలో మాటలలోని ద్ధ, కర్కశత్వం, నంగి, న త్తి మొదలగు దుర్లక్షణములన్నీ తొలగిపో , క్రమేపీ అతి చక్కని స్వరము రాగలదు

2 కరక్కాయలు బాగా ముదిరినవిగా సి తెచ్చి, ఎండించి, త్తని చూర్ణముగా చేసి, భద్రపరచుకోవాలి ఆ రువాత ప్రతినిత్యమూ స్పూన్ కరక్కాయ చూర్ణంలో స్పూన్ ంచి తేనె కలిపి, సేవి ంచే- కొంది కాలానికే పలుకులలో ఁఁ ము, చిలుకపలుకుల ంటి మాటలు రాగలవు.

3 వస, కరక్కాయలు, అతిమధురము సమ భాగాలుగా దెచ్చి, ఏ వస్తువున కావస్తువే మెత్తని చూర్ణం గావించి, మూడింటినీ మిశ్రమం చేయాలి దీనితో నాల్గవవంతు అక్కలకర్ర చూర్ణం కూడా కలిపి, ఈ మొత్తం చూర్ణమునకు నాలుగింతలు పాతబెల్లం చేర్చి, దీన్ని బాగా నూరి, కొంచెం తేనె కూడా చేర్చి లేహ్యపాకంగా- తయారుజేసి, ఒక జాడీలో భద్రపరచుకోవాలి. ప్రతిదినమూ ఉదయం-సాయంకాలం ఉసిరిక పండు మాణం గల లేహ్యాన్ని సేవిస్తుంటే- కంఠ దోషములు, నాలుక దోష లు అంతరించి; మధురమైన, ఆకర్షణీయమైన, ధారాళమగు సంభాషణ యగల సుస్వరము లభించగలదు. అనర్గళముగా ఏ విషయమునైనను మాట్లాడి, ఇతరులను రంజింపజేయవచ్చును

4. మంచి పుట్ట తేనెను- సన్నని సెగపైని కొంచెం వేడిచేసిన త వాత నులి చ్చని తేనెను- ముఖమంతా పలుచగా రాచి ఉంచి, ఆ గంట రకు ంపై ఆ తేనెను ఆరనిచ్చిన పిమ్మట- నులివెచ్చని నీ ృతో క గి వే వాలి. ఈ విధిగా ప్రతినిత్యమూ చేస్తుంటే- ముఖ చ ్రము దు ్వ ్ఞ సంతరించుకోగలదు

5. అర క్క నిమ్మపండు రసంలో- ఒక టీ స్పూన్ తే కలిపి, పింగాణి సాసర్లో పోసి, వెడల్పాటి పా లో ళ్ళు మరగ ట్టి పిమ్మట- ఈ సాసర్ ని మునిగిపోకుండాఆ నీళ ల్లో ెపె , బాగా కల లి (సన్నని సెగపైన కూడా ఉంచవచ్చు), ఆ త వాత రు వెచ్చగా న్న తేనె, నిమ్మరసం కలిపిన ఈ మిశ్రమాన్ని పెదవులకు, కంటి రెప్ప లకు, మూతి చుట్టూ రాసి మెత్తగా మర్దన గావించాలి. ఈ ప్రకారం-ప్రతి నిత్యం ంటే- పెదవుల నల్లదనంపోయి, గులాబిరంగు మారుతవి. కనురె లపైన, మూతిచుట్టూ ఉన్న నల్లని మచ్చలు లగి పోతవి. కనురెప లకు, కంటిచుట్టూ ఉన్న వలయాలు రూపుమా , ముఖము ప్రకాశ ంతముగా తయారౌతుంధి. బుగ్గలపై మర్దనచేస్తే- ఆ బుగ్గలు అరుణా ఛాయతో మెరసిపోగలవు

6. ఎర్రగా పండిన (ముదరపండిన) దొండపండు ఒకటి, పచ్చ ద్రాక్షపళ్ళు ఐదు కలిపి- పేస్ట్‌వలె మెత్తగా నూరి, దీనిలో ఒక టీ
న్ తేనె కలిపి- ఈ పేస్ట్‌ని ముఖానికి పూతపూసి, అరగంటాగి, చ ళ్ళతో కడిగి వేస్తుండాలి ఈ విధంగా నిత్యము ఆచరిస్తూ వుంటే- ము సౌందర్యం ఇనుమడించి, అత్యంత ఆరోగ్యవంతముగాను, ఆకర్ష ణీ ంగాను తయారౌతుంది

7. ఒక పింగాణీ లేక గాజు పాత్రలో- 1 కోడిగ్రుడ్డులోని సొన పోసి దానిలో రెండు టీ స్పూన్‌ల కొబ్బరినూనె, ఒక టీ స్పూన్ మంచి తేనె పోసి, అన్నీ బాగా మిశ్రితం చేసిన తరువాత- ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించటమేగాక, జుట్టు కుదుళ్ళకు, కొనలకు కూడా బాగా పట్టించి, చేతితో బాగా రుద్దాలి ఆ తరువాత అరగంటసేపు వ్యవధి నిచ్చి, తలకు-జుట్టునకు వేడినీళ్ళతో- ఆవిరి పట్టాలి (లేక ఒక టవల్ మరిగే వేడినీళ్ళలో తడిపి, పిండి, తలకు కట్టుకోవాలి) తిరిగి ఒక పావుగంట జరిగిన తరువాత మామూలుగా కుంకుడుకాయ రసంతో గానీ, సీకాయ పొడితో గానీ, షాంపూ లాంటి వాటితో గానీ తలస్నాన చెయ్యాలి. ఈ విధంగా వారానికి రెండు పర్యాయాలు చేస్తుంటే వెం కలు కుసుమ పేశలములవలె మెత్తగా వంగుటయేగాక, పొడుగు రిగి, నల్లగాను, రమణీయంగాను మారుతాయి జుట్టు ఏ విధంగా వం తే ఆ విధంగా వంగుతుంది.

8. 8వంతులు శాండల్ డ్ ఆయిల్, ంతులు రోజ్ టర్, 4 వంతులు మందారపువ్వు రస , 1 వంత 1 వంతు ప రు, 1 వంతు అరగదీసిన మంచి గం ము, పాతిక ం మరువము నె, పాతికవంతు లవంగనూనె సేక ంచి- వీటిన టి బాగా మి తము చేసి, ఒక సీసాలో పోసి, గాలి ని విధంగా మూత గించి ఉంచాలి. ఆ తరువాత ప్రతినిత్యము స్నానానికి ముందుగా ఈ రిమళ ద్రవ్యాన్ని శరీరానికి రాసి, మర్దన గావించిన పిమ్మట- పది నిమిషాలాగి, గోరు

వెచ్చని వేడినీళ్ళతో స్నానం చేస్తుంటే- ఆ దినమంతా వారి శరీరం-సుగంధ పరిమళాలు వెదజల్లు తుంటుంది ఈ పరిమళ ద్రవాన్ని నెలకొక పర్యాయం తయారు చేసుకొనటం మంచిది ! ప్రతినిత్యం వాడుకకు ముందు సీసాని బాగా కుదపాలి (షేక చెయ్యాలి.)

9 ధనియాలు, జాజికాయలు, లవంగాలు, వట్టివేళ్ళు, కురువేళ్ళు, సమభాగాలుగా తీసుకువచ్చి, బాగా యెండిన పిమ్మట- ఏ వస్తువున కావస్తువే దంచి, మెత్తని చూర్ణంగా చేసి విడివిడిగా ఉంచుకోవాలి. ప్రతినిత్యం స్నానానికి ముందు 3 పాళ్ళ ధనియాల పొడి, 2 పాళ్ళ జాజికాయల పొడి, 4 పాళ్ళ వట్టి కురు వేళ్ళ పొడి కలిపి- దానిలో 2 పాళ్ళు తేనె, 4 పాళ్ళు రోజ్ వాటర్, 8 పాళ్ళు మందార పువ్వుల రసం కలిపి, గుజ్జుగా జేసి, శరీరానికి నలుగు బెట్టుకొని- అరగంట తరువాత స్నానం చేస్తుంటే-శరీరానికి మృదుత్వము, సుకుమార సౌందర్యము లభించగలవు.

10 అత్యద్భుత సౌందర్యానికి, శరీర ధగధగలకు- ఈ క్రింది విధానం పెట్టింది పేరు ! మీరు ఆచరించి. మీ శరీర కాంతిని మరింత మెరిసేలా చేసికోండి !

ఒక కోడిగ్రుడ్డులోని తెల్లని సొనలోని- 1 స్పూన్ తేనె, రెండు స్పూన్‌ల నువ్వులనూనె వేసి, బాగా కలపాలి. ఆ తరువాత రెండు స్పూన్‌ల బాదంనూనె, కొంచెం సెనగపిండి, కొంచెం సర్ఫ్ పౌడర్ వేసి. ఆ మొత్తం గుజ్జులాగా బాగా కలపాలి ఆ తరువాత తగినన్ని పాలు, రెండు-మూడు చుక్కలు రోజ్ ఎసెన్స్ చేర్చి, చిక్కని ద్రవంగా చేసి; ఒక సీసాలో పోసుకొని- ప్రతినిత్యము స్నానానికి అరగంట ముందుగా ఒళ్ళంతా రాసుకొని (నలుగుబెట్టే విధంగా) ఆ తరువాత గోరువెచ్చ నీళ్ళతో స్నానం చేస్తుంటే- శరీరం అత్యధిక కాంతివంతమై, నూతన ధగధగలతో నిండి ఉంటుంది. ద్రవం గల సీసాను చల్లని (రిఫ్రిజిరేటర్ స్థలంలో- భద్రపరచటం చాలా అవసరం ! ప్రతిరోజు ద్రవాన్ని వా

ముందుగా సీసాను షేక్ చెయ్యటం మరువరాదు. లేకపోతే గట్టిపడే అవకాశము లున్నవి. సీసాకు గాలి చొరని గట్టి మూతను బిగించి ఉంచాలి.

11. గుంటుకలగరాకు రసం- 8 భాగాలు, మందార పువ్వుల రసం-8 భాగాలు, మరువం రసం-8 గాలు, మల్లెపువ్వుల రసం-8 భాగాలు, దవనం రసం-8 భాగాలు, వ్వులనూనె-8 భాగాలు కలిపి-ఒక పాత్రలో పోసి, అందులో త్తగా నలగగొట్టిన బావంచాలు-1 భాగం, కరక్కాయలు-2 భాగాలు, జా మొగ్గలు-2 భాగాలు, తక్కోలాలు-1 భాగం, కురువేళ్ళు-2 భాగాలు కలిపి- పొయ్యి మీద పె , సమమైన వేడి తగిలే విధంగా బాగా కాయాలి. ఈ విధంగా కలిపిన రసాలన్నీ ఇరిగిపోయి, కేవలం నువ్వులనూనె-8 భాగాలు మా మిగిలేవరకు మరగ కాచిన తరువాత దించి, చల్లారబెట్టి- నూ వడకట్టి, సీసాలో పోసి, గాలి దూరని విధంగా, మూత బిగి , ద్ర పరచుకోవాలి. స్త్రీలు-పురుషులు ఈ నూనెను జుట్టుకు ప్రతిని సు కొనుచున్న- కేశములు సుకుమారములై, సుగంధ పరిమళాల నిండి ఉంటవి ఈ తైలము కేశసౌందర్యమునకే గాక; మాడునకు చలువను కలుగజేసి, అన్ని విధములైన శిరో వ్యాధులను, నేత్ర వ్యాధులను పోగొట్టి, దృష్టిని చక్కగా నుంచగలదు. కొందరు, నేత్రబాధలు, శిరోబాధలు గలవారు నిత్యము ఈ తైలమును నడినెత్తి యందు మర్దన గావించుకొనుచుండెదరు.

12. కలబందగుజ్జు, మర్రిపాలు, ఆముదము కలిపి వ్యాజ్ లైన్ వలె నూరి- శిరోజములకు ఎక్కడ అవసరమో అక్కడ రాచి- ఆ ంట్రుకలను ఏ భంగిమలో త్రిప్పి ఉంచితే అవి ఆ విధంగానే వుండి తవి. ఐతే ఏ రోజు కారోజు కొబ్బరినూనె రాచి, కుంకుడుకాయ సంతో- శిరఃస్నానం చెయ్యకపోతే జుట్టు జడలు కట్టే ప్రమాద న్నది.

13. ఆడవారికి గానీ, మగవారికి గానీ ఒత్తుగా ఉన్న జుట్టులో-పేలు ప్రవేశిస్తే... అనుక్షణము అవి తలలో (వెంట్రుకల మూలల్లో)

గులగులమంటూ - రక్తాన్ని పీల్చి వేస్తుంటవి. అనతికాలంలోనే వెంట్రు కలు బలహీనమై, రాలిపోయి, బట్టతల (బోడితల) ఏర్పడగల ప్రమాద మున్నది. అదీగాక- నిరంతరమూ తల గోక్కుంటూ ఉంచే చూచేవా కి ఏవగింపుగా కూడా వుంటుంది అందువ తలలో పెలు గలవారు ప నూనె దెచ్చి- కురులంటేటట్లుగా రాస్తుం పేలసంతతి నశించిపోగల . పేలను సమూలంగా నాశనం చెయ్య నికి మనవారు చాలా విధానా అనుసరిస్తుండేవారు. ఈనాడు మార్కె లో మనకు చాలా మందులు కూడ లభిస్తున్నవి పేలను నిర్లక్ష్యంగా వదలివేయటం అందానికీ, ఆరో గ్యానికీ కూడా అంత మంచిదికాదు.

14. ఆఖరుగా మనం గోరంటాకుని గురించి చర్చించుకోవటం మరచిపోకూడదు. ఇది తెలుగింటి ఆడపడుచులకు వరప్రసాదం లాంటిది తద్దె పండుగలు వస్తున్నవంటే ఆడ పిల్లలంతా గోరంట చెట్లపై ఎగబ డటం మనం చూస్తూనే ఉంటాము. దానికి కారణం గోరంటాకు హస్తాలకు పాదాలకు శోభ చేకూర్చుటయే ! ఈ విధంగా హ -పాదాలను వినూత్న శోభలతో కొంతకాలంపాటు అలరించి ఉంచే ఆ మరొకటి లేదని చెప్పకతప్పదు. అందుకనే ఈ గోరంటాకుకి ఒక ప్ర్య క స్థానం ఆపాదించబడ్డది.

గోరంటాకు కోసి- తెచ్చి, పుల్లాపుడకా ఏరివేసిన తరువాత రో వేసి, గారెల పిండివలె మెత్తగా రుబ్బాలి అది గుజ్జు ఐన తరు త దాంట్లో ఒక చెక్క నిమ్మరసం గానీ లేక రెండు స్పూన్ల చి త పండు రసం గానీ కలిపి- హస్తములకు, పా ములకు, ' ళ్ళకు- వి ధ రీతుల (డి న్స్)లో పెట్టుకోవాలి. అది ఆ పోయి, చు లాడిపోయే వరకు ఉ , తరువాత కడిగివేస్తే, హస్త, దాలపైన మొ ట గోరం టాకు గు మనం ఏ ఆకారములో పెట్టు- న్నామో ఆ విధ న ఎర్రటి రంగుగల చ్చలు- శోభాయమానంగా కనిపిస్తుంటవి. ఆకువల్ల ఏర్పడిన రంగులు కొన్ని నెలల వరకు మాసిపోవు. అంతేగాక గోరం

టాకు చర్మరోగాలను నిరోధించే శక్తి కలిగి ఉన్నది. అందుకే పూర్వం ప్రతి ఇంటి పెరట్లోను గోరంట చెట్టు విధిగా పెంచుతుండేవారు. స్త్రీలకు హస్త సౌందర్యము కొనితెచ్చే ప్రధాన వస్తువు గోరంటాకే మరి!

15 గోరంటాకు తరువాత చెప్పుకోవలసినవి తములపాకులు! ఇవి నోటికి- అలంకారాన్ని, శోభను చేకూర్చగల వనటంలో అతిశయోక్తి లేదు. భోజనం కాగానే- తములపాకులతో తాంబూలం వేసుకొంటే తిన్న ఆహారం త్వరగా జీర్ణమగుటయేగాక, ముఖ (నోటి) రోగాలు రాకుండా కాపాడుతుంటుంది.

ఐదు లేత తములపాకులను- తొడిమలు, ఈనెలు తీసి, శుభ్రపరచి, వాటికి తగు మాత్రముగా నీరు సున్నం రాచి, ఒక వక్క, ఒక ఏల క్కాయ, 2 లవంగాలు, కొంచెం పచ్చకర్పూరం చేర్చి, నోటిలో పె కొని, కొద్దికొద్దిగా నములుతుంటే.... పెదవులు ఎర్రబడటమే గాక; నో చక్కని సువాసనలను విరజిమ్ముతూ వుంటుంది. తాంబూలంలో మ కొందరు- జాజికాయ, జాపత్రి, కస్తూరి, వెండిపూత రేకులు, కాచు మొదలైన ఇతర సురంధ ద్రవ్యాలు డా వేసుకుంటారు. కొందరు సున్నానికి బదులు- షోడా ఉ వాడట కూడా ఉన్నది. ధనవంతులైతే సున్నానికి బదులుగా మంచి త్యాల భ స్మాన్ని వాడుతుంటారు "త్వరితముగా పదార్థాలను జీ ం పించటం- - తాంబూలం అగ్రగామి!" అని చెప్పక తప్పదు. మిశదేశంలోను, ఉత్తర దేశంలోను గల ప్రజలు నిరంతరము తాంబూల నములుతూనే వు టారు.

అన్ని హంగులం బాటుగా తా లం నమ తుంటే- మెరిసి దే అందం మరికొన్ని రూపు-రేఖలు ది కుంటుంది. c లం నమలే రిలో- ఒక రకమైన దర్పము, హు తనము ప్రతిఫ వుంటుంది. నికితోడు ఆరోగ్యానికి కూడా రోజుకి- ఒకటి, రెండు ్యయములు తాంబూలం వేసుకోవటం చాలా మంచిది. అందుకే భారతీ ల ఆచార- వ్యవహారాలలో తాంబూలం అగ్రస్థానం వహించింది. విం భోజనాలు

పెట్టక పోయినప్పటికీ- తాంబూలం ఇస్తే అధికంగా గౌరవించినట్లుగా భావిస్తారు మనవారు

దుస్తులు - వింత శోభలు

ఎన్ని అలంకారాలున్నప్పటికీ, ఎంత సౌందర్యం ఉన్నప్పటికీ ధరించే దుస్తులు (వస్త్రాలు) సరిగా లేకపోతే అవన్నీ నిరర్థకంగానే కని పిస్తుంటవి. ఒక విధంగా చెప్పాలంటే ? ఏ అందచందాలు లేకపోయినప్ప టికీ వస్త్రధారణలో శ్రద్ధ వహిస్తే అందరినీ రంజింపజేయవచ్చు. ఐశ్వర్యం ఉన్నదో లేదో ? మంచి బట్టలు ధరించి పదిమందిలోకి వెళితే గౌరవ మర్యాదలకు లోటుండదు. ధనవంతులైనా, రూపవంతులైనా, సరియైన వస్త్రాలు ధరించకపోతే వారి విలువ ఇతరులచేత గుర్తించబడదు

వస్త్రాలలో స్వచ్ఛమైన తెలుపు రంగు వస్త్రాలను- స్త్రీ-పురుషులు ఎవరు ధరించినప్పటికీ పదిమందినీ ఆకర్షించి, ఉన్నతతాన్ని కలిగిస్తవి. సాధారణంగా పురుషులకు తెలుపురంగు వస్త్రాలు- విశేషంగా ఉపకరించ గలవు ఇంకా బంగారురంగు, కావిరంగు, గోధుమ రంగు వస్త్రాలు పురుషులకు అందాన్ని, అలంకారాన్ని సమకూర్చేవిగా ఉంటవి. పురు నలుపు, ఎరుపు, పసుపు, కాషాయ రంగులు గల వస్త్రాలు అన్ని ఉపయోగించరాదు ఇవి నైరాశ్యాన్ని, ప్రతీకారాన్ని, నియమాన్ని, గ్యాన్ని తెలియజేస్తుంటవి. ఈనాడు మార్కెట్‌లో లభించే వివిధ రంగు కలయికలు గల- పలు రకాల వస్త్రాలను వారి వారి శరీర రంగును బట్టి అనుకూలమైనవిగా ధరించవచ్చును.

స్త్రీల విషయంలో- ఏ రంగు ఒంటి వారికైనా . తెలుపు రంగు వస్త్రాలు చాలా బాగుంటవి స్త్రీలకు దాదాపు అన్ని రంగులూ ఆకర్ష యంగానే వుంటవి. ఐతే బాగా శరీరచ్ఛాయ గలవారు- లేలికపాటి రంగులు (లైట్ కలర్స్), చామనచాయ ఒంటివారు- మిశ్రమ రంగులు, ఛాయ తక్కువ గలవారు- ముదురు రంగు గల వస్త్రాలు ధరిస్తే— వారి సౌందర్యం ద్విగుణీకృతంగా మారుతుంది.

సహజ శింగారాలు- తగిన రంగులతోనే శృంగారాలుగా మారుతవి. ఏ రంగు వస్త్రాలు ఏ సమయంలో ఉపయోగించాలో కూడా స్త్రీలు ప్రత్యేకంగా తెలుసుకోవటం చాలా అవసరం ! పండుగలు, పేరంటాలు, వి ుదులు, వినోదాల్లో లేత గులాబి రంగు, పసుపు, ఆకుపచ్చ, నీలము, కెంపురంగు, దుస్తులు చాలా ఆకర్షణీయంగా నుంటవి. సినిమాలు-షికార్లు, ప్రయాణాలు జరిపే సమయాలలో మృదు న తేలికపాటి దుస్తులు- లేత రంగులు గలవి ధరిస్తే బాగుంటుంది. వి కరమైన సన్నివేశాలు, విషాద స్థలాలలో పాల్గొనేటప్పుడు అతి సాధారణ న వస్త్రాలు వాడాలి ఇవి నలుపు, స్నఫ్‌కలర్, మట్టిరంగు, కొద్ది ఎ పు కలసిన తెలుపురంగులు ఐవుంచే సందర్భోచితంగా నుంటవి.

శృంగారమనేది.... అరవై నాలుగు కళల్లో- ఒక కళ ! స్త్రీ-పురు షుల పరస్పర ప్రేమ బంధాన్ని-దృఢవంతము చేసి, వారిరువురి హృద యాలలో ఎనలేని స్నేహానురాగాలను నిండించేదే- శృంగారము! ఈ శృంగార సందర్భాలలో పూ ్వం నుంచి అధికంగా వాడబడుచున్నది- స్వచ్ఛమైన తెలుపురంగు దు లే ! ఐనా- స్త్రీలు తమ తమ పురుషుల ష్టమైన రంగుల్ని, పురు లు-స్త్రీలు మెచ్చే రంగుల్ని వాడటంలో బ్బంది ఉ దదు. సహజసి ంగా- శృంగార సన్నివేశాల్ని ర క్తి కట్టిం చటానికి- తెలుపు, లేత గులాబి, పసుపు, ఆరంజ్, లైట్ బ్లూ, కొద్ది పసుపు కలిసిన తెలుపు, ఊదారంగు, వ ంగపువ్వురంగు, లేత ఆకుపచ్చ, కెంపు (మెజంటా) రంగుల దుస్తులు బాగా సహకరించగలవు. సభలలో ప్రసంగించేటప్పుడు, అధికారుల వద్దకు వెళ్ళేట డు నలుపు, నీలం, ఎరుపు, ఆకుపచ్చ మినహా ఇతర రంగుల్లో కొ వచ్చినట్లు కనిపించే ఏ రంగు వస్త్రాలనైనా ధరించవచ్చును ! స్త్రీలు- ని-పాటలు చేసుకొనే టప్పుడు లేత రంగుల మీద- వేరొక ముదురు రం గళ్ళు లేక డిజైన్స్ గల వస్త్రాలు ధరించటం చాలా అవసరం !

అన్నింటికన్నా ముఖ్యమైనవి "అన్న-వస్త్రాలు"! అన్నం-శక్తినీ, ఆరోగ్యాన్ని; వస్త్రం- మానాన్ని, ఔనత్యాన్ని కాపాడుతుంటవి. అందుకే జాతకాలు చెప్పేవారు- ఎన్ని మాటలు చెప్పినా .. చివరికి "అన్న-వస్త్రాలకు లోపం ఉండదు "అని చెబుతుంటారు ధరించేవస్త్రాలు- అత్యధిక మూల్యం కలిగిన చీని చీనాంబరాలే గావచ్చు, లేక మాన్యులకు అందుబాటులో ఉండే నేత వస్త్రాలే గావచ్చు! అని ఏ నప్పటికీ సందర్భాన్ననుసరించి ఆయా రంగులు కలిగి ఉంటే ఆ సంద- లు రక్తి కడుతుంటవి. అంతేగాక, వయసుని బట్టి కూడా వస్త్రాల రం-గ్లోను, నాణ్యతల్లోనూ- భేదాలు పాటిస్తుంటారు కొందరు! బాల్యంలో- ఏ రంగు దుస్తులు ధరించినా-ఎవ్వరూ అంతగా పట్టించుకోరు కాగా అవి చూచేవారికి ముద్దొస్తుంటవి కూడా! యౌవన, కౌమార దశలలోనే- సరియైన రంగులు గల వస్త్రాలని ఎన్నుకొని, ధరిస్తుండటంవల్ల- ఆకర్షణ అధికంగా వుంటుంది.

ఆభరణాలు - అలంకారాలు

పూర్వకాలంలో- రాణీవాసపు స్త్రీలకు, జమిందారీ వంశాల వారికి- ఏడువారాల నగలు ఉంటూ ఉండేవి ఆదివారం నుండి శనివారం వరకు- ఏ వారం రోజున ఆ వారానికి నిర్ణయించిన ఆభరణాలనే ధరిస్తుండేవారు ఆ రోజుల్లో! బంగారం ధరలు ఆకాశాన్నంటటం ప్రారంభించిన ఈ రోజుల్లో మధ్యతరగతి కుటుంబాలలో నగల ధారణ చాలా తగ్గిపోయింది. అదీగాక పాశ్చాత్య నాగరికత కలవాటు పడ్డ యువతీ-యువకులు ఆభరణాలు ధరించటం వల్ల కలిగే అందచందాలనే పూర్తిగా మరచిపోయారు కొందరు స్త్రీలైతే మంగళసూత్రాలు కూడా తీసివేసి, వంటిపేట చైన్ తోనే కాలక్షేపం చేస్తున్నారు.

పుష్టిగా, ఆరోగ్యంగా ఉన్నవారు- రంగురంగుల వస్త్రాలతోబాటు అనువైన ఆభరణాలను కూడా ధరిస్తే దేవకన్యల్లాగా కనిపిస్తారు స్త్రీలకు వారి వయసును బట్టి ఆభరణాలు- అందాన్ని కలిగిస్తవి. పని

పాపలకు- మామిడిపిందెల మొలత్రాడు, కాళ్ళకు-చేతులకు కడియాలు మెడలో ఒక లాకెట్, వ్రేలికి చిన్న ఉంగరము ఉంటే చూడ ముచ్చట గొల్పుతుంటారు. బాలికలకు- కాళ్ళకు గజ్జెల పట్టాలు, చేతులకు గాజులు ఒక వ్రేలికి ఉంగరం, చెవులకు రింగులు, ముక్కుపుడక, మెడలో ఒక గొలుసు (ముత్యాల హారం) ధరింపజేస్తే,- సాక్షాత్తుగా పరమేశ్వరియే బాలిక రూపంలో వచ్చినట్లుంటుంది యౌవనవతులు- మామిడి పిందెల ప లు, ముకు పుడ, చెవులకు పద్మాల క లు (రవ్వలు చెక్కి), వేళ కు త్యం-పగడ గల రెండు ంగ లు, జడబిళ్ళ, జడ ప్పలు, పి బిళ్ళ, గాజులు, మెడలో తా లు లేక పగడాల రంతో టు ఒక చైన్ ధరిస్తే అతిలో సౌం ర్యంతో ఆకర్షిస్తుం టారు వి హిత స్త్రీలు- కౌమార దశలో న వారు- పై అలంకారా లతో బాటుగా కాలి వ్రేళ్ళకు మెట్టెలు, మెడలో మంగళ సూత్రాలు నల్లపూసల గొలుసు, ప్రధానపు ఉంగరము, వడ్డాణము కూడా ధరిస్తే అపర లక్ష్మీదేవిలాగా కనిపిస్తుంటారు. ఉన్నవారు రవ్వల నెక్లెస్ కూడా ధరించవచ్చును కొంచెం వయసు పైబడినవారు- సింపుల్‌గా ముఖ్యమైన ఆభరణాలను ధరించటం వల్ల వారియందొక సద్భావన కలుగుతుంది.

"శక్తి ఉందికదా ?" అని ఆభరణాలని చేయించుకొంటే సరిపోదు. వాటిని ధరించే విధానము, జాగ్రత్తగా కాపాడుకొనే సామర్థ్యము కూడా కావాలి ఐశ్వర్యాన్ని- "పదిమందికీ చెప్పు కోవటానికా ?" అన్నట్లు కొందరు రకరకాల ఆభరణాలతో శరీరమంతా కప్పిపుచ్చుతుంటారు. ఆ సందర్భాలలో- చూచేవారికి వారు ధరించిన నగలే కనిపిస్తవి గానీ; వారి సౌందర్యం మాత్రం కనిపించదు సహజ సౌందర్యానికి నగల వాడకం పరిమితంగానే ఉండటం మంచిది అదీగాక శరీరాన్ని బట్టి, సందర్భా న్ననుసరించి మాత్రమే సొమ్ములు ధరించాలి లేకపోతే ఉన్న అందం కూడా పోతుంది. బాగా లావుపాటి నడుము గలవారు- వడ్డాణం పెట్టు

కున్నా, కురుచజడ గలవారు- కుప్పెలు, జడబిళ్ళలు ధరించినా- అసహజంగాను, ఏహ్యంగాను కనిపిస్తుంటవి అందుకే ఆభరణాలను అలంకార ప్రాయంగానే వాడాలి వాటిద్వారా నూతన శోభ రావాలిగాని, ఉన్న శోభ నశించకూడదు

దిన చర్యల్లో - దాగిన అందాలు

కొందరు ఏ విధమైన ఆర్భాటాలు లేకుండానే-అందంగాను, ఆకర్షణీయంగాను వుంటుంటారు. అట్లా ఉండటం- వారి అదృష్టంగానే భావించాలి. సహజ సిద్ధమైన నిత్యజీవితంలో- చాలామంది స్త్రీ పురుషులు వారి యొక్క దైనందిన చర్యలలో ఎన్నో అందాలని ప్రతిఫలింపజేస్తుంటారు. కొందరు నడుస్తుంటే- హంసలు నాట్యం చేసినట్లు, నెమిళ్ళు ఆడినట్లు- సోయగాలు కనిపిస్తు టవి వారినలా చూస్తూ కాలం తెలీకుండా ఉండిపోవచ్చును. కొందరు మాట్లాడుతుంటే- వీణలు మీటినట్లు, కోయిలలు కూసినట్లు ఉంటుంది మరికొందరు నవ్వితే- వెన్నెల- వానలో ముత్యాల చినుకులు జల్లున రాలినట్లుగా ఉంటుంది. ఇంకొందరు తమ విశాలమైన నేత్రాలతో- చూచే విధానంలో పలురకాల అందాలు దోబూచులాడుతుంటవి. ఈ విధంగానే పాటలు పాడేటప్పుడు, పనులు చేసేటప్పుడు, పిల్లలను లాలించేటప్పుడు, వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు, ప్రయాణాలలోను, నిరీక్షణ (వెయిటింగ్ టైమ్) సమయాలలోను, వినోదాలు తిలకించే వేళలలోను, కోప-తాపాలు కలిగియున్నప్పుడు, ఆనందోహాలు అధికమైనప్పుడు, స్నానం చేసేటప్పుడు, ఆహారం తినే సందర్భాలోను ఒకటేమిటి అనేకానేక సందర్భాలలో రకరకాల అందాచిందిస్తూ . మురిపంగా కనిపిస్తారు ఈ ప్రక్రియలను తమంత గమనించి, ఆ విధంగా వర్తించుట కూడా అలంకార మనే చెప్పవచ్చు .

అందానికి - అందం చేకూర్చే పూలు

"పూలు" అంటే ఇష్టపడని స్త్రీ-పురుష లెవ్వరూ వుండరు. పూలు అందానికి రూపులు దిద్ది, అలంకారాన్ని హెచ్చించటమే గాక-

వాటిని వాడే విధానాన్ని బట్టి, మనసుల్ని రంజింపజేసి, బాదల్ని పోగొట్టి, ప్రశాంతతను కలుగజెయ్యటంలో బాగా ఉపకరించగలవు. స్త్రీలు- తమ శిరోజాలలో పూలను, పుష్పమాలను ధరిస్తుంటారు అంతకు ముందు అధికమైన అందంతో మిరుమిట్లు గొల్పుతున్నప్పటికీ- పూలమాల జడలో పెట్టిన వెంటనే మరో నూతన విద్యుల్లతే వారి అందంలోకి వచ్చి చేరినట్టుగా ఉంటుంది. "విరిమల్లె దండలు- జడలం దల్లని వనితల బ్రతుకొక బ్రతుకే ?" అన్నాడొక కవి సార్వభౌముడు! మల్లెపూలు కలిగించే అనుభూతిని వర్ణించటం- చాల కష్టమైన పని! "కరినాత్ముల"ని పేరు గాంచినవారు కూడా- గులాబీలను ప్రేమించకుండా ఉండలేరు విర జాజులు- శృంగార సన్నివేశాలలో సార్వభౌమత్వాన్ని పొందినవని అందరికీ తెలుసు ! కనకాంబర పుష్పాలు- స్త్రీల పాలిట పారిజాత కుసుమాలని చెప్పక తప్పదు ఇంకా- పద్మాలు, చెంగల్వలు, బంతులు, చేమంతులు మొదలైన పుష్పాలు- ఇంతుల అందాలను అందలమెక్కించి మెప్పించేవే !

ప్రతిఏడూ మల్లెపూలతో జడ అల్లించుకోని ఆడవారు బహు అరుదేమో ? పెండ్లికాని పిల్లలు- కనకాంబరాలు, గులాబీలను అధికంగా ఇష్టపడితే, పెండ్లి ఐన వనితలు- సన్నజాజుల్ని, మల్లెల్ని, సంపెంగల్ని బాగా అభిమానిస్తుంటారు "మొగలితో జడ అల్లించుకుంటే- మొగుడొస్తాడనే" సామెత ఉన్నది అట్లాగే "జాజిపూలైతే . . రాత్రి జాగారం తప్పదు !" అని కూడా అంటుంటారు. పూలు- శరీర శోభనే గాక; మానసిక సౌందర్యాన్ని కూడా పెంపొందించగల సుకుమార సాధనాలు.

కేశ సంరక్షణ

స్త్రీ సౌందర్యానికి శోభనిచ్చే అతి ముఖ్యమైన వాటిలో- కేశములు ప్రధానమైనవి. వాటి సంరక్షణకు తగిన- కొన్ని మార్గాలను ఈ క్రింద ఇవ్వడమైనది.

జుట్టును శుభ్రం చేయడం (తలస్నానం)

తలస్నానం ఎంత తరచుగా చెయగలిగితే- అంత మంచిది. వీలైతే రోజూ చేయవచ్చు! మి ముఖం మీద, ఒంటి మీద, చేతుల మీద రోజూ మట్టి నేరుతున్నట్లే జుట్టు మీద కూడా మట్టి పే కుం టుంది కాబట్టి ముఖం, కాళ్ళు, చేతులు రోజూ కడుక్కొంటున్న రోజూ జుట్టును కూడా శుభ్రం చేసుకో లి తరచు తలస్నానం చే దం వలన నష్టం లేదు రోజూ తలస్నానం యని వారు- చేసిన ు జుల్లో రెండు సార్లు శుభ్రం చేసుకోవడం అ ం! నీటి ఉష్ణోగ్రత ముఖ్యం గాదు! తలకు జల్లు (షవర్) స్నా తే మరీ మంచిది!! ముందు జుట్టును బాగా తడపాలి మునివ్రేళ్ళ - జుట్టులోనికి జొనిపి, జుట్టు పాదుల వరకు తడిసేటట్లు చూడా ఆ తరువాత షాంపూను చేతిలో వేసుకొని, కొబ్బరినూనె వ్రాసుకుంటున్నట్లు ముందు చేతులకు పులుము కొని, తలకు పట్టించాలి అంతేగాని, షాంపూను తలమీద పోసుకోవడం (వంపుకోవడం) మంచి పద్ధతి గాదు. ఆ విధంగా మీరు షాంపూని ఊర కనే వృథా చేసిన వారౌతారు.

అప్పుడు జుట్టును మునివ్రేళ్ళతో (గోళ్ళతో మాత్రం కాదు)- నెమ్మదిగా మసాజ్ (మర్దన) చేయాలి ఆ తరువాత షాంపూ పూర్తిగా వదిలేవరకు ఎక్కువ నీటితో, ఎక్కువసేపు కడగాలి జుట్టుమీద షాంపూ- ఏ మాత్రం మిగలకూడ ఆ విధంగా ట్టును పూర్తిగా శుభ్రముచేసి, జుట్టుయందలి నీళ్ళ గా పిండివేయ డి! లేదా పొడి తువాలుతో దులుపుకోండి! అం , తువాలుతో డవగూడదు

బజార్లో- షనర్లు లభి యి. ఇవి పు కు వ్రాసేవి కావు, జు మాత్ర వాసేవి! కం షనర్లను నె దిగా జుట్టుకు మాత్రమే ంచాలి గాని తలమీద మర్ద చేయరాదు దువ్వుకోవా లనుకున్న దువ్వెన పళ్ళు ఎడంగాను, చివర్లు మొ గాను వుండే దువ్వెనలు డాలి గాని, దగ్గర పళ్ళు, సూదిపళ్ళు వున్న ఎంతమాత్రం మంచివి గా .

కండిషనర్లు వాడేవారు- దానిని ఎక్కువసేపు వుంచరాదు. దాని వలన ఆదనపు ప్రయోజన మేమీ వుండదు. —శుభం:—

విశేష 'ప్రజాదరణ' పొందిన మా ప్రచురణలు

స్రితిపాగము వాస్తు వండిల్

I సత్యనారాయణ సిద్ధాన్తి గారి

వాస్తు శాస్త్రము	20/-
స్తు యంత్ర రత్నావళి	24/-
హ వాస్తు చంద్రిక	18/-
వాస్తు సారము	15/-
తిష శాస్త్రము	25/-
త్రేయ తంత్ర విద్య	24/-
ప ంజలి' యోగ సాధన	15/-
కు డలినీ శక్తి	15/-
మంత్ర శక్తి	15/-
గోచార గ్రహ ఫలితాలు	12/
అష్ట నాగ పూజ	10/-
స్తోత్ర రత్నమాల	12/-
అందానికి మార్గాలు	10/-
అంగ సాముద్రిక శాస్త్రము	15/-
హౌస్ ప్లాన్స్	20/-
ఇంద్రజాల రహస్యాలు	10/-
మహేంద్రజాలం	10/-
సంధ్యావందనము	15/-
అన్ని రాశుల వారికి ఫలితాలు	6/-
విడి రాశులు	రాశి 1కి 4/-
జననకాల ఫలదీపిక	15/-
సంఖ్యా ఫలితాలు	6/
జాతక చక్రము వేయడమెలా ?	20/-

***గంగారామ్**, M.A గారి*

డెస్క్ వర్క్ ఇంగ్లీష్ గ్రామర్	
★ పార్-I 'పార్ట్స్ అఫ్ స్పీచ్	15/
★ "టెన్స్	

"శాస్త్రి D ఆదినారాయణ రావు గారి

చిన్నారి పేర్లు	20/-
చిట్కా వైద్యం	16/-
చిట్కా వైద్యం-2	18/-
తెలుగు సామెతలు - సూక్తులు	16/-
55 జాలీ జోక్స్	15/-
లకు చిట్కాలు	16/-

హ ప్రవీణ రాయప్రోలు రథాంగపాణి గారి

హవాస్తు దర్పణం	12/-
గు వ్యాకరణము	15/-
షిర్డి సాయినాథ చరిత్ర (పారాయణ గ్రంథము)	18/-
హనుమద్వైభవము (పారాయణ గ్రంథము)	18/-
హనుమద్విజయము	20/-
తెలుగు వెలుగు	18/-
మానవ "ధర్మ శాస్త్రం"	15/-
స్తోత్ర ప్రభాకరము	15/-
హాస్య కథలు	12/-
భారతీయ కామకళా శాస్త్రము	16/-

రాష్ట్ర భాషా ప్రవీణ **"శ్రీ చిత్ర" పురాణపండ గారి**

శ్రీ మహాలక్ష్మి నిత్య పూజ	6/-
దాంపత్య కామకేళి	15/-
ఆయుర్వేదమ్	
అనుదిన ధర్మాలు	
★ నామ జపం - జపఫలం	
★ నిత్యానుష్ఠాన సంపుటి	
★ కలియుగదైవం-కల్యాణ ఘట్టాలు	

L రత్నాజీ, సూర్యకుమార్ K N మూర్తి వేగుంట జ్యోతి గార్ల

నా ! మీకు కావలసినది ?	16/-	పరీక్షలలో ఫస్ట్ క్లాస్ మీదే !	16
9 స్టెప్స్ To సక్సెస్	20/-	బ్యూటీ గైడ్	20

★ స్టార్ మార్క్ ఉన్నవి స్టాక్‌లో లేవు. స్టార్ మార్క్ లేనివి మాత్రమే స్టాక్‌లో ఉన్నవి

Cont 4th Cover

విశేష 'ప్రజాదరణ' పొందిన మా ప్రచురణలు

డా॥ A. ప్రభాకరబాబు, M.B.B.S., I.A.S.E.C.T. గారి...

ఆహారం - వైద్యం	16/-
ఆహారం - వైద్యం-2	24/-
మెడికల్ బుక్	18/-
సెక్స్ పవర్	20/-
సెక్స్ సైన్స్	18/-
ఎలర్జీ వ్యాధులు	16/-
ఆరోగ్య దీపిక	15/-
సెక్స్ ఎడ్యుకేషన్	20/-

డా॥ K.V.N.D. ప్రసాద్, D.H.M.S., M.H.S. (London) గారి...

వైద్య ప్రపంచము	18/-
ప్రకృతి వైద్యం	20/-
మెడికల్ గైడ్	12/-
హెల్త్ & బ్యూటీ	20/-
యోగశాస్త్రం	22/-
సెక్స్ & హోమియో	25/-
హోమియో వైద్యం	20/-
హోమియో వైద్యం-2	15/-
★ మెడికల్ డిక్షనరి	15/-
★ అయస్కాంత చికిత్స	15/-
★ ప్రథమ చికిత్స	10/-

ముంగర కోటేశ్వరరావు, M.A. గారి...

అబ్రివేషన్స్ డిక్షనరి	16/-
జనప్రియ "జనరల్ నాలెడ్జ్"	15/-
All in All జనరల్ నాలెడ్జ్	10/-
'మిని' జనరల్ నాలెడ్జ్	8/-
పాకెట్ కేలండర్ & నోట్ బుక్	6/-
★ 'జనప్రియ' ఇంగ్లీష్ గ్రామర్	15/-

'హస్త రేఖా ప్రవీణ'

A.V. సారథి, B.Com. గారి...

హస్త సాముద్రికము	25/-

యర్నాగుల సుధాకరరావు, B.Com. గారి...

మీరూ "జర్నలిస్ట్" కావచ్చు...!	18/-

Md. నఫీజుద్దీన్ (సౌజన్య), M.A. గారి...

వర్డ్ పవర్	8/-
ఇడియమ్స్ & ఫ్రేజెస్	12/-
★ లెటర్ రైటింగ్	15/-
పరీక్షలలో ఫస్ట్ ర్యాంక్ రావాలంటే... ?	20/-

వేముల వెంకటేశ్వర్లు, B.Com. గారి...

Word World Series....

A Unique Book on Usage of ADJECTIVES	15/-
A Unique Book on Usage of ADVERBS	10/-
★ A Unique Book on Usage of VERBS	15/-
★ 'కంప్యూటర్' విజ్ఞానము	20/-

లక్కోజు రమేష్‌బాబు గారి...

ప్రాచీన కామకళ	12/-
వాత్స్యాయన కామసూత్రాలు - ఆధునిక లైంగిక ఆచరణలు	18/-
అతీత శక్తులు-అద్భుత వాస్తవాలు	10/-
ఆధునిక గృహ నిర్మాణ నమూనాలు	20/-

రాధా మనోహరన్ M.A., M.L.I.Sc. గారి...

★ పుట్ట గొడుగుల పెంపకముతో పుట్టెడు లాభాలు	20/-
★ ఆచార్య నాగార్జునుడు (చరిత్ర-వైద్య తంత్రము)	15/-
★ "తులసి"తో చికిత్సలు	6/-
★ "పసుపుతో" వైద్యం	6/-
★ "చిన్నుల్లి"తో వైద్యం	6/-

C.V. చిదంబరరావు, M.A., B.Ed. గారి...

★ చిరస్మరణీయులు	12/-

★ స్టార్ మార్క్ ఉన్నవి స్టాక్‌లో లేవు. స్టార్ మార్క్ లేనివి మాత్రమే స్టాక్‌లో ఉన్నవి.

గమనిక : పై వాటిలో మీకు కావలసిన పుస్తకాల ఖరీదును క్రింది అడ్రస్‌కు M.O. చేయండి! పైకము మాకు అందగానే సదరు పుస్తకాలను కేవలము Rs. 1-00 కి V.P.B.P.లో పంపగలము. ఉత్తర-ప్రత్యుత్తరాలకు రిప్లైకార్డ్ తప్పక వ్రాయాలి. M.O. కూపన్‌లో కావలసిన పుస్తకాల పేర్లు, అడ్రస్ స్పష్టముగా వ్రాయాలి. ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని R.T.C. బస్‌స్టేషన్ బుక్ స్టాల్స్‌లోనూ, రైల్వే స్టేషన్స్‌లోని హిగ్గిన్ బాథమ్స్ మరియు ప్రైవేట్ బుక్ స్టాల్స్‌లోనూ మా ప్రచురణలన్నీ లభించును.

జనప్రియ పబ్లికేషన్స్, తెనాలి-522 201. Phone No. 23037.